www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -253 గురువారం18 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## కాంగ్రెస్‌దే పైచేయి

### పంచాయతీల్లో అత్యధిక స్థానాలు కైవసం

**ఇదే ఊపుతో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు**

**22న కొత్త సర్పంచ్‌ల ప్రమాణస్వీకారం -ప్రశాంతంగా మూడోవిడత పోలింగ్**



హైదరాబాద్**డిసెంబర్: 17 ప్రజావినికిడి**
గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఈ నెల 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో జరిగిన పోలింగ్‌లో అన్నింటా హస్తం హవా కొనసాగింది. రాష్ట్రంలో మొత్తం12,728 సర్పంచ్ స్థానాలను ప్రభుత్వం నోటిఫై చేసింది. ఇందులో 22 స్థానాల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. రెండు స్థానాలపై కోర్టు స్టే విధించింది. 1,207 స్థానాలు ఏకగ్రీవం కాగా 11,497 స్థానాలకు పోలింగ్ జరిగింది. మిగతా 2లో...

## హైదరాబాద్‌కు రాష్ట్రపతి

**ద్రౌపది ముర్మకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటీ సీఎం**



హైదరాబాద్,**డిసెంబర్: 17 ప్రజావినికిడి**
శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు మిగతా 2లో...

## సొంత గడ్డపై ఉన్నట్లుంది

**మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం**

**సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది**

**ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం**



న్యూఢిల్లీ**డిసెంబర్: 17 ప్రజావినికిడి**
ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరపున స్నేహపూర్వక సోదరభావ శుక్షాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. మిగతా 2లో...



## మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

**రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేసిన మంత్రి లోకేశ్**



అమరావతి**డిసెంబర్: 17 ప్రజావినికిడి**మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం అందజేసింది. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన మిగతా 2లో...



## ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

2లో.

## రాష్ట్రంలో కొత్త డిస్కంకు సర్కార్ ఆమోదం

**ఉత్తర్వులు జారీ చేసిన ఇంధన శాఖ**

ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌కు ఆదేశం

సబ్సిడీలు, రైతుల ఉచిత విద్యుత్‌కు కట్టుబడి ఉన్నాం

జీవోలో స్పష్టం చేసిన ప్రభుత్వం



## పార్లమెంటులో మూడు కీలక బిల్లుల ఆమోదం

**వ్యతిరేకించిన ప్రతిపక్షాలు..ఆందోళన**

విస్తృత పరిశీలనకు పంపాలని డిమాండ్

తిరస్కరించిన అధికార పక్షం

బీమా రంగంలో వందశాతం ఎఫ్‌డీఐ బిల్లు కూడా..



న్యూఢిల్లీ **డిసెంబర్: 17 ప్రజావినికిడి**
పార్లమెంటు ఉభయ సభల్లో మూడు కీలక బిల్లులను కేంద్రం ఆమోదించింది. ఉపాధి హామీ చట్టం %-% 2005 సవరణ, వీబీ జీ రామ్ జీ బిల్లు, పౌర అణుశక్తి రంగాన్ని ప్రయివేటీకరించే శాంతి బిల్లులను బుధవారం ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే అధికార పక్షం ఆమోదింపజేసుకుంది. రాజ్యసభలో ప్రతిపక్షాల నిరసనల మధ్య బీమా రంగంలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) ను అనుమతిస్తూ బిల్లును ఆమోదించారు.
మిగతా 6లో...

## ఆ ఐదుగురు బిఆర్ఎస్ సభ్యులే

### అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు

**ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు**

**తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే**

హైదరాబాద్,**డిసెంబర్: 17 ప్రజావినికిడి** ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మిగతా 2లో...



## పల్లె ప్రజల తీర్పు..

### కాంగ్రెస్ పతనానికి నాంది!

**అధికార పక్షానికి 50 శాతం సీట్లు దక్కడం చరిత్రలో లేదు.. పల్లెల్లో చిచ్చుపెట్టిన రేవంత్‌కు జనం బుద్ధి చెప్పారు**

**బీఆర్ఎసకు ఇది సామాన్య విజయం కాదు. చరిత్రలో నిలిచిపోతుంది.. ఫలితాలతో సీఎంకు ముచ్చెమటలు పట్టాయి**

**మా కార్యకర్తలపై దాడులు తెగబడేవారికి బుద్ధి చెబుతాం: కేటీఆర్**

**హైదరాబాద్, డిసెంబర్: 17 ప్రజావినికిడి**రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల్లో పల్లె ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ పతనానికి నాంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాధారణంగా పంచాయతీ ఎన్నికలు అధికార పక్షానికి ఏకపక్షంగా ఉంటాయని, అయితే ముఖ్యమంత్రి, కాలికి బలపం కట్టుకొని తిరిగినా.. మంత్రులు మోహరించినా సగం సీట్లు సాధించడానికి కాంగ్రెస్ తంటాలు పడిందన్నారు. ఈ ఎన్నికల ఫలితాలతో సీఎం రేవంత్‌రెడ్డికి ముచ్చెమటలు పట్టాయన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సొంత గడ్డపై ఉన్నట్లుంది

(మొదటి పేజి తరువాయి)

తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం.ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

**ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం**



భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్-ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ది పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు రాష్ట్రపతి

(మొదటి పేజి తరువాయి)

ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

# మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

(మొదటి పేజి తరువాయి)

శ్రీచరణిని ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. మంత్రి నారా లోకేష్ రూ.2.5 కోట్ల చెక్‌ను శ్రీచరణికి అందజేశారు. బుధవారం ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణికి మంత్రి లోకేష్ స్వయంగా చెక్‌ను అందించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని సర్కార్ కేటాయించింది. అలాగే డిగ్రీ పూర్తయిన తర్వాత శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడాశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌దే పైచేయి

(మొదటి పేజి తరువాయి)

మూడు విడతల్లోనూ కాంగ్రెస్ మెజార్టీ సర్పంచ్ స్థానాలను దక్కించుకుంది. తుది వార్తలు అందే సమయానికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 6,822 స్థానాల్లో గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతుదారులు 3,518 స్థానాల్లో గెలిచారు. బీజేపీ 703 చోట్ల, ఇతరులు 1,654 స్థానాల్లో విజయం సాధించారు.నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం, కామారెడ్డి, జగిత్యాల, సంగారెడ్డి, మహబూబాబాద్ సహా 28 జిల్లాల్లో కాంగ్రెస్ ఆధిక్యాన్ని చాటింది. ఆ పార్టీ బలపర్చిన అభ్యర్థులు పెద్దఎత్తున గెలుపొందారు. సిద్దిపేట, కుమరంభీం ఆసిఫాబాద్, మెదక్, రంగారెడ్డి, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆ పార్టీ మద్దతుదారులు గట్టి పోటీ ఇచ్చారు. రెండో విడతలో నిర్మల్ జిల్లాలో అనూహ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వెనక్కి నెట్టి బీజేపీ మద్దతుదా రులు మెజార్టీ స్థానాలను దక్కించుకున్నారు. మొత్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ స్థానాలను దక్కించుకోగా, బీఆర్ఎస్ రెండవ స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 53, బీఆర్ఎస్ 27.5, బీజేపీ 5.5, ఇతరులు 14 శాతం స్థానాలను దక్కించుకున్నారు. సర్పంచ్ స్థానాల్లో గణనీయ మైన స్థానాలు దక్కించుకున్న నేపథ్యంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలుస్తోంది. సర్కార్ మౌఖిక ఆదేశాల మేరకు అధికారులు తగిన కసరత్తు చేస్తున్నట్టు సమాచారం.తుది విడత పంచాయతీ ఎన్నికల్లోనూ అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు దక్కించుకుంది. మొదటి, రెండో విడతల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని ఊపు మీదున్న ఆపార్టీ.. చివరి విడతలోనూ సత్తా చాటింది. బుధవారం జరిగిన పోలింగ్‌లో 3,752 సర్పంచ్ స్థానాలకు 12,652 మంది, 28,410 వార్డు స్థానాలకు 75,618 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. తుది వార్తలు అందే సమయానికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 1,948 స్థానాల్లో గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతుదారులు 1,017 స్థానాల్లో గెలిచారు. బీజేపీ 197 చోట్ల, ఇతరులు 417 స్థానాల్లో విజయం సాధించారు. నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం, కామారెడ్డి, జగిత్యాల, సంగారెడ్డి, మహబూబాబాద్ మొదలగు 25 జిల్లాల్లో కాంగ్రెస్ ఆధిక్యాన్ని చాటింది.

# ఆ ఐదుగురు బిఆర్ఎస్ సభ్యులే

(మొదటి పేజి తరువాయి)

మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గరువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

# పార్లమెంటులో మూడు కీలక బిల్లుల ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

ఈ బిల్లుల ఆమోద సమయంలో కేంద్రంపై నిరసన తెలుపుతూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. 'ఉపాధి' సవరణ బిల్లుపై కేంద్రం మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చర్చకు ప్రవేశపెట్టగా, ప్రతిపక్ష ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లుతో గ్రామీణ ఉపాధి రంగం కుదేలవుతుందని, వలసలు పెరిగి గ్రామీణాభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని విమర్శించారు. వీటితో పాటు రాష్ట్రాలపై అదనపు భారం కూడా పడుతుందని నొక్కి చెప్పారు.ఈ బిల్లును విస్తృత పరిశీలన కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ), సెలక్ట్ కమిటీలకు పంపాలని వారు డిమాండ్ చేశారు. పౌర అణుశక్తి బిల్లుపై ఆ శాఖ మంత్రి జితేంద్ర సింగ్ చర్చకు ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల నుంచి తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. ఈ రంగం ప్రయివేటు గుత్తాధిపత్యానికి వెళ్తుందని, అదానీ, అంబానీ, టాటా, జిందాల్ వంటి కార్పొరేట్లకు లాభం, జాతీయ భద్రకు ముప్పు వాటిల్లుతుందని ధ్వజమెత్తాయి. ఈ బిల్లును కూడా జేపీసీకి పంపాలని డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌ను తిరస్కరించిన కేంద్రం, తనకున్న సంఖ్యా బలంతో ఏకపక్షంగా ఆమోదించుకుంది.మరో వైపు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం ఎఫ్‌డీఐలను అనుమతిస్తూ బిల్లును చర్చకు ప్రవేశపెట్టారు. ఈ బిల్లు దేశ బీమా రంగాన్ని చిన్నాభిన్నం చేస్తుందని, ఈ రంగంపై విదేశీ శక్తుల ఆధిపత్యం పెరుగుతుందని ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు. దేశ ప్రయోజనాలకు విఘాతం కలగడంతో పాటు ఎల్ఐసీ వంటి కోట్లాది మంది పాలసీదారులున్న సంస్థలపై ప్రత్యక్ష ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వాడుకలో లేని 71 చట్టాల రద్దు లేదా సవరణకు సంబంధించిన బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టగానే మిగిలిన బిల్లుల తరహాలోనే ఆమోదించుకున్నారు. ఉభయ సభల్లో ప్రతిపక్ష నేతలు చేసిన డిమాండ్లను తిరస్కరిస్తూనే కేంద్రం ఏకపక్షంగా తన సంఖ్యా బలంతో బిల్లులను ఆమోదించుకుంది.

# పల్లె ప్రజల తీర్పు.. కాంగ్రెస్ పతనానికి నాంది!

(మొదటి పేజి తరువాయి)

అధికార పార్టీ ఇంత తక్కువ స్థానాలకు పరిమితం కావడం, ప్రదాన ప్రతిపక్షం ఇన్ని పంచాయతీలను గెలవడం గతంలో ఎన్నడూ లేదన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ మోసాలు, వైఫల్యాలపై తెలంగాణ పల్లె ప్రజలు మోగించిన జంగ్ సైరన్ అని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి రెండేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారని, హామీలు అమలు చేయకుండా.. రైతాంగాన్ని ఇబ్బంది పెట్టారని, పచ్చని పల్లెల్లో చిచ్చు పెట్టారని ఆరోపించారు. రెండేళ్లలో హామీలు అమలు చేయకుండా, పల్లెల్లో రాజకీయ హింసను తెచ్చిన కాంగ్రెసకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈ తీర్పు తర్వాత రానున్న ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ మరింత పతనం కాక తప్పదన్నారు. కాంగ్రెస్ అదికార దుర్వినియోగాన్ని, బల ప్రయోగాన్ని, హింసను ఎదుర్కొని, తమ పక్షాన నిలబడి పోరాడే బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులకు ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. ఇది సామాన్య విజయం కాదని, చరిత్రలో నిలిచిపోయే పోరాటమని, ఈ యుద్ధంలో సైనికుల్లా పోరాడిన ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు సలాం చేస్తున్నానన్నారు. అరాచక కాంగ్రెసను, రేవంత్‌రెడ్డిని మట్టి కరిపించేందుకు గులాబీ శ్రేణులు చేసిన అలుపెరగని పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్న ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో సమాధానం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కాగా బీఆర్ఎసపార్టీ ప్రధాన కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో బుధవారం రాత్రి అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆపార్టీ నేతలు సీహెచ్ రాకేశ్‌కుమార్, తలసాని సాయికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు.

# ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

**అక్కడే ఉండడంతో రాజకీయంగా చర్చలు**



హైదరాబాద్, **డిసెంబర్: 17 ప్రజావినికిడి:**తెలంగాణ సీఎం రేవంత్ హస్తినలో మూడు రోజుల నుంచి మకాం వేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లడం కొత్తకాదు, పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రుల్ని కలవడమూ కొత్త కాదు.. మరి ఇప్పుడే ఎందుకు ప్రత్యేకంగా అక్కడే ఉ ండిపోవడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ హైదరాబాద్ టూర్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళిపోయారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఉప్పల్ స్టేడియం నుంచే నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేదు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృధ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటీ సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు. ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

# రాష్ట్రంలో కొత్త డిస్కంకు సర్కార్ ఆమోదం

**ఉత్తర్వులు జారీ చేసిన ఇంధన శాఖ**

హైదరాబాద్**డిసెంబర్: 17 ప్రజావినికిడి**

రాష్ట్రంలో మూడో విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం) ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్త డిస్కమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు ఇందన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ బుధవారం జీవో నెంబర్ 44 విడుదల చేశారు. ఇటీవల రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం మేరకు ఇందన శాఖ చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఉన్న రెండు డిస్కంల పరిధి ఎక్కువగా ఉండటం, విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు డిస్కంల ఆర్థిక కష్టాలను తీర్చేందుకు మూడో డిస్కం ఉపయోగ పడుతుందని సర్కార్ భావిస్తోంది. ఈ క్రమంలోనే మూడో డిస్కం ఏర్పాటుకు సంబందించి ప్రభుత్వం విధివిదానాలను ప్రకటించింది.

మూడో డిస్కం ఏర్పాటకు సూచించిన విధివిధానాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (ఎస్పీడీసీఎల్) నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (ఎన్పీడీసీఎల్) ప్రభుత్వం ఆదేశించింది. ఎల్‌టీ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, వినియోగదారులు, స్మార్టు మీటర్ హోల్డర్లు, మానవ వనరులను మూడో డిస్కంకు కేటాయించాలని పేర్కొంది. సరిహద్దుల నిర్ధారణ, టీజీ జెన్కో, ఇంటర్-స్టేట్ సోలార్, సీజీఎస్, ఐపీపీలతో ఎస్పీడీసీఎల్‌కు 70.55, ఎన్పీడీసీఎల్‌కు 29.45 శాతం ఉన్న పవర్ పర్చేస్ అగ్రిమెంట్‌కు అనుగుణంగా మూడో డిస్కంకు విద్యుత్ కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలని సూచించింది. మూడో డిస్కంకు 600 ఇంజినీర్లు, 1,000 ఆర్టిజన్లు, ఓఅండ్ఎం స్టాఫ్, 340 మంది అడ్మినిస్ట్రేషన్ సిబ్బందిని కేటాయించాలని ప్రభుత్వం సూచించింది. మూడో డిస్కం అమల్లోకి వచ్చేనాటికి వాటి ఆస్తులు, అప్పుల ఆధారంగా ప్రత్యేక బ్యాలెన్స్ షీట్‌ను సిద్ధం చేయాలని జీవోలో ప్రభుత్వం పేర్కొంది.

**సబ్సిడీలన్ని మూడో డిస్కం పరిధిలోకే**

వ్యవసాయానికి, పేదల గృహాలకు 200 యూనిట్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్‌ను అందించే పథకాలన్ని మూడో డిస్కం పరిధిలోకి తీసుకు రానున్నారు. ఇందుకు సంబంధించిన తాజాగా ప్రతిపాదించిన విధివిదానాలకు అనుగునంగా బదిలీ చేయనున్నారు. బకాయిలను ఎప్పటికప్పుడు చెల్లించకపోవడంతో రెండు డిస్కంలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త విద్యుత్ ముసాయిదా బిల్లుకనుగుణంగా రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని సంస్కరించే చర్యల్లో బాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం18 డిసెంబర్ 2025

# శంషాబాద్ లో ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

### శంషాబాద్ లో ఈఎస్ఐ హాస్పిటల్ కు 16.6 కోట్ల నిధులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

### ఈఎస్ఐ ఉద్యోగులకు పేద ప్రజలకు ఉచిత వైద్యం అందె అవకాశం -తెలంగాణ బీజేవైఎం అధ్యక్షుడు సేవేళ మహేందర్





**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 17:**శంషాబాద్ లో ఈఎస్ఐ హాస్పిటల్ ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ప్రధానమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.. భారతీయ జనతా పార్టీ శంషాబాద్ శాఖ అధ్యక్షులు దేవేందర్ కొనమల్ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శంషాబాద్ ప్రాంతంలో ఈఎస్ఐ హాస్పిటల్ ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి ఆమోద ముద్ర తెలపడం అర్శించదగ్గ విషయం శంషాబాద్ ప్రజలతో పాటు యావత్ తెలంగాణ ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు.శంషాబాద్ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ప్రత్యేక మార్కు మొదలైందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి శంషాబాద్ ప్రజల తరఫున తెలంగాణ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ఆసుపత్రికి నిర్మాణం కోసం తక్షణమే 16.6 కోట్ల నిధులు స్థలాన్ని కేటాయించడం ఆస్పత్రిని త్వరగా నిర్మాణం పూర్తి చేయడం వల్ల ఈఎస్ఐ ఉద్యోగులతోపాటు ఎంతోమంది పేద ప్రజల లకు ఉచిత వైద్య అందె అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ప్రజలుకు మేలుచేసే ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అందుకే నేడు ప్రజలందరు నరేంద్ర మోడీకి అండగా నిలబడాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొనమొల్ల దేవేందర్, వంశీ యాదవ్,తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా "శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి" 17వ వార్షికోత్సవ వేడుకలు...

### వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
132 - జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్.రెడ్డి నగర్ ఫేజ్ -1 లోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ 17వ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కాశీ విశ్వేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఐక్యతతో కాలనీవాసులంతా ఒక్కతాటిపై ఉంటూ కాలనీ అభివృద్ధితో పాటు ఆలయ అభివృద్ధికి పాటుపడుతుండటం సంతోషకరమైన విషయమని,ఆ కాశీ విశ్వేశ్వర స్వామి దయా,కృపా కటాక్షాలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అదేవిధంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ ఎస్.గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.శంకర్, జి.భారతీ,టి. శివరామిరెడ్డి, దేవాలయ కోశాధికారి పి.రాము,లక్ష్మీ మోహన్,కాలనీ వాసులు,మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు,సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్,ఆటో బలరాం,సమ్మయ్య నేత,తోకల నగేష్ రెడ్డి, మధు,కాలే గణేష్, శ్రీకాంత్,బాల మల్లేష్, కుంట వేణు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరుమార్పుపై

# మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చాలని తీసుకున్న నిర్ణయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా సూరారం కాలనీ బస్‌స్టాప్ పరిధిలోని మహాత్మా గాంధీ అలాగే డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీపేరు మీద ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని పేరుమార్చడం బీజేపీ ప్రభుత్వ రాజకీయ సంకుచితత్వానికి నిదర్శనం.పేరు మార్చడమే కాకుండా కూలీలకు కనీస వేతనాలు పెంచడం, పని దినాలు 100 నుంచి 200కి పెంచడం, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి అని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ పేరును పథకం నుంచి తొలగించడం దేశ చరిత్రను మార్చే ప్రయత్నంగా కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, ఇటువంటి నిర్ణయాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు సోమ్మన్నగారి శ్రీధర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి,నాగి రెడ్డి, సంజీవ రెడ్డి,మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్,హరి కిరణ్,కరణ్,గఫ్ఫార్ , రాంచందర్,రాజు హరి,నరేందర్, యూసఫ్,హేమ తులసి,శైలజ,రేఖ , ప్రసన్న,అర్చన,రమ్య, సంతోషి,డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్,గణేష్, బుయ్యని శివ,ఎండి లాయక్, సంతోష్ ముదిరాజ్,ఎండి జాకీర్,నరేందర్ రెడ్డి, నర్సింహా,చందు, బుచ్చి రెడ్డి,సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులకు కార్పొరేటర్ చింతల అరుణ శంకుస్థాపన



**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ డివిజన్ పరిధిలో ప్రజలకు ఎదురవుతున్న వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది. నాగోల్ మూసి నుండి ఆదర్శ్ నగర్ కాలనీ కమాన్ వరకు రూ.6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న వరద కాలువ స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులకు బుధవారం రోజు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఘనంగా శంకుస్థాపన చేశారు.
నాగోల్ డివిజన్‌లో ప్రతి వర్షాకాలంలో అనేక కాలనీలు వరద నీటితో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో,ఈ సమస్యను పూర్తిగా నివారించాలనే లక్ష్యంతో ఈ వరద కాలువ నిర్మాణాన్ని చేపట్టినట్లు కార్పొరేటర్ తెలిపారు.నాగోల్ మూసి పరిధిలోని వర్షపు నీటిని క్రమబద్ధంగా వెళ్లిపోయేలా రూపొందించిన ఈ స్ట్రామ్ వాటర్ డ్రైన్ వల్ల ఆదర్శ్ నగర్ కాలనీతో పాటు పరిసర కాలనీల్లోకి నీరు చేరకుండా ఉండే అవకాశం ఉంటుందని వివరించారు.
ప్రజల అవసరాలే తన పాలనకు ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్న కార్పొరేటర్ నాగోల్ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.డ్రైనేజీ, రోడ్లు,తాగునీటి సరఫరా,వీధి దీపాలు వంటి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నామని, ప్రజలు కోరిన ప్రతి అంశంపై త్వరితగతిన స్పందించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ వరద కాలువ పనులు పూర్తయ్యాక రాబోయే వర్షాకాలంలో కాలనీల్లో నీటి నిల్వ సమస్య పూర్తిగా తగ్గి,ప్రజలు భయంలేకుండా జీవించగలుగుతారని తెలిపారు.ఈ అభివృద్ధి పనులు నాగోల్ డివిజన్ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలుస్తాయని కార్పొరేటర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం

# నూతన కార్యవర్గం



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎంపిక మంగళవారం సూరారం కాలనీ లోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం భవనంలో జరిగింది.సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాత కార్యవర్గాన్నే కొనసాగిస్తూ అనారోగ్యంతో సంఘ కార్యకలాపాలలో ఉత్సాహంగా పాల్గొనలేక పోతున్న సభ్యుల స్థానంలో సంఘకార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటున్న సభ్యులకు కార్యవర్గంలో స్థానం కల్పించినట్టు గోగులపాటి కృష్ణమోహన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ పరిష్ఠత,విస్తరణ కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు.శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా గోగులపాటి కృష్ణమోహన్,ప్రధాన సలహా దారునిగా సర్వేపల్లి రమేష్ కుమార్,సలహా దారులుగా రామదాసు పరశురామ శర్మ, హనుమంతరాయ శర్మ,ఉపాధ్యక్షులుగా శ్రీరామశర్మ చక్రధారి, గడ్డం రాంబాబు, ప్రధానకార్యదర్శిగా నిట్టల వెంకట వీరభద్ర సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శులుగా పురోహితుల హరిరాఘవేంద్ర శర్మ, సింహాచలం శ్రీధరాచార్యులు, ప్రచార కార్యదర్శులుగా రాచపూడి ప్రభాకర్ శర్మ,కోడూరి జగదీష్ శర్మ,కోశాధికారిగా రుద్రావర్జుల సంజీవరావు, ప్రాంతీయ కార్యదర్శులుగా వెంకటేశం రాధాకృష్ణ,రామడుగు రామకృష్ణ శాస్త్రి, అచ్యుతుని ఫణీంద్ర, కనుపర్తి సాయిరాం, కార్యవర్గ సభ్యులుగా దుర్గా నాగమోహన్ ఆదూరి,శివభాస్కర్, గీర్లపల్లి సాయి భరత్ రామ్,చింతపట్ల వెంకటరమణాచార్యులు,మహిళా కార్యవర్గ సభ్యురాళ్ళుగా నందూరి మాలతి, రుద్రావజ్ఝల సుబ్బలక్ష్మి, సింహాచలం గీత,గడ్డం రుచిత,పుట్రేవు హైమ, రాచపూడి శ్రావణి, బండి సూర్య సుందరి, గంటి సునీతలను ఏకగ్రీవంగా ఎన్నికచేసినట్లు తెలిపారు.

## క్లాట్ ఫలితాల్లో సత్తా చాటిన శంషాబాద్

# కేపీ 21 సెంచరీ కళాశాల విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం





**ప్రజావినికిడి, (శంషాబాద్):**ఇటీవల నిర్వహించిన క్లాట్ పరీక్షలో శంషాబాద్ లోని కెపి 21 సెంచరీ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో బుధవారం ప్రకటించిన క్లాట్ ఫలితాల్లో శంషాబాద్ రాళ్లగూడలోని కెపి 21 సెంచరీ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించార ని కళాశాల యాజమాన్యం కృష్ణ ప్రదీప్,భవాని శంకర్, వరుణ్,వేణు లు తెలిపారు.మా కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఏ ఉదయ్ కుమార్ క్లాట్ ఎంట్రెన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా ఎస్టి కేటగిరిలో 51 ర్యాంకు, అదేవిధంగా తెలంగాణ ఎస్టీ క్యాటగిరి లో మొదటి ర్యాంకు, బాలికల విభాగంలో వర్షిని రాథోడ్ ఆల్ ఇండియా ఎస్టీ ర్యాంకు 211,తెలంగాణ క్యాటగిరిలో 11వ ర్యాంకు సాధించిందని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ కే పి 21 సెంచరీ కళాశాల నుంచి మొదటి ర్యాంకు 11వ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి

### కాంగ్రెస్ పార్టీ నూతన ప్రజా ప్రతినిధులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
కూసుమంచి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన ప్రజా ప్రతినిధులను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన.అందించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.
నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు శాలువ కప్పి,స్వీట్లు తినిపించి మంత్రి అభినందనలు తెలిపారు.అలాగే ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులను కూడా అభినందిస్తూ,గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని సూచించారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పారదర్శకంగా, బాధ్యతతో వ్యవహరించాలని కోరారు.ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులను కూడా కలిసి ఆయన మాట్లాడారు. అధైర్యపడొద్దని,పార్టీ కోసం,ప్రజల కోసం పనిచేస్తూనే ఉండాలని హితవు పలికారు. అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధైర్యం చెప్పారు.

# గంగపుత్ర సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా సాయి చరణ్



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘము రాష్ట్ర కార్యాలయం లో గడప శ్రీహరి అధ్యక్షతన పూస సాయి చరణ్ ని తెలంగాణ రాష్ట యూవజన ఉపధ్యక్షులు గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సాయి చరణ్ మాట్లాడుతూ, నాపై ఉన్న నమ్మకంతో ఈ పదవిని నియమించినందుకు గంగపుత్ర నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కార దిశగా ఉంటానని అన్నారు.

# చంద్రగిరి నగర్ లో నెలకొన్న సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ పరిధి చంద్రగిరి నగర్ లో నెలకొన్న పలు సమస్యలపై పాదయాత్ర చేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో గీత, ముస్తఫా,ఖాజా, బాపూజీ తదితర నాయకులు బస్తీ వాసులు పాల్గొన్నారు.

# దేశీయ క్యాబ్ భారత్ ట్యాక్సీ

## జనవరి 1నుంచి ఢిల్లీలో ప్రారంభం

**న్యూఢిల్లీ,డిసెంబర్: 17 ప్రజావినికిడి**




ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి ప్రైవేటు సంస్థలకు దీటుగా కేంద్ర సహకార శాఖ ఆధ్వర్యంలో దేశంలో తొలిసారిగా సహకార క్యాబ్ సేవలు ప్రారంభం కాబోతున్నాయి. 'భారత్ ట్యాక్సీ' పేరుతో వస్తున్న ఈ సేవలు వచ్చే నెల నుంచి ప్రారంభం కాబోతున్నాయి. తొలుత దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 1వ తేదీ నుంచి ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్టు కేంద్రం తాజాగా ప్రకటించింది. ఆ తర్వాత ఈ యాప్ సేవలను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తేనున్నారు. ఇందులో ఆటో, క్యాబ్, బైక్ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ సేవలకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తయినట్లు వెల్లడించింది. ఈ భారత్ ట్యాక్సీ యాప్ ఆండ్రాయిడ్, ఐవోఎస్ రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది. యూజర్లు తమ మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇదివరకు ఉన్న క్యాబ్ ఛార్జీల నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా.. ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండానే ఈ సేవలను పొందే అవకాశముంది. సుమారు 56 వేల మంది డ్రైవర్లు భారత్ ట్యాక్సీ యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ సేవల్లో రైడ్ ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని డ్రైవర్లకే చెల్లిస్తారు. అతి తక్కువ నామినల్ రుసుముతో డ్రైవర్లు ఈ ప్లాట్‌ఫాంలో పనిచేయవచ్చని తెలిపింది.

# గెలిచిన వార్డు సభ్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్





**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 17**

:నర్కూడ గ్రామపంచాయతీలో గెలిచిన వార్డు సభ్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో కనక మామిడి కిట్టు ఫార్మ్‌హౌస్ లో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో నర్కుడ గ్రామపంచాయతీ లో నూతనంగా గెలిచిన వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణు గోపాల్ రాజేంద్ర నగర్ నియోజకవర్గం జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు నావల్ల కుమార్ యాదవ్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. భవిష్యత్తులో ఎలా ముందుకు వెళ్లాలో కార్యాచరణపై చర్చించారు. గెలిచిన సభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గూడపు రాజు,బుర్కుంట గోపాల్,బుర్కుంట సంజయ్,నిరటి మల్లేష్ మెండే కుమార్ యాదవ్,కనక మామిడి విష్ణు,నిరటి నర్సింహ్మ, శ్రీకాంత్,వినోద్,మెడిబై శ్రీను,పలువురు పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. అనంతరం వార్డు సభ్యులు మనోభావాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటామని కార్యకర్తలు భరోసా ఇవ్వడం జరిగింది.

## షాద్ నగర్ గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో

# పురుగుల అన్నం కలకలం






**నాణ్యతలేని భోజనంతో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రమాదం**

**విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు తప్పవు**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ స్పష్టం**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో బుధవారం రాత్రి డిన్నర్ సమయంలో విద్యార్థులకు అందించిన అన్నంలో పురుగులు కనిపించడంతో తీవ్ర భయాందోళన నెలకొంది. భోజనం చేస్తున్న సమయంలోనే ఈ విషయం గమనించిన విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ కు,విద్యార్థి సంఘాలకు సమాచారం అందించారు. ఈ ఘటనపై స్పందించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ గిరిజన కళాశాలలు,వసతి గృహాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషపూరితమైన,నాణ్యతలేని భోజనాలతో గిరిజన విద్యార్థుల జీవితాలను అనారోగ్యాల బాట పట్టిస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని అధికార యంత్రాంగం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ,ఆచరణలో మాత్రం అవి ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. ఇలాంటి నిర్లక్ష్య ధోరణి కొనసాగితే విద్యార్థుల భద్రతపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ఈ ఘటనపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.







## పెద్దషాపూర్ గ్రామ ఉపసర్పంచ్ గా

# తాళపల్లి నందు ఎన్నిక





**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 17:**

శంషాబాద్ మండలం పెద్దషాపూర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా పడిన నేపథ్యంలో ఎన్నికల అధికారులు బుధవారం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో పెద్దషాపూర్ గ్రామ ఉపసర్పంచ్ గా తాళ్లపల్లి నందు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,నాపై నమ్మకంతో నన్ను పెద్దషాపూర్ గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నందుకు దేవులపల్లి సునిత సత్యనారాయణ గౌడ్ వార్డు సభ్యులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెద్ద షాపూర్ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ సహకారంతో గ్రామ ప్రజల మనోభావాలకు తగ్గట్టు అభివృద్ధి పనులు చేపట్టి పెద్ద షాపూర్ గ్రామపంచాయతీని



శంషాబాద్ మండలంలోని కాదు జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి శాయాసక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గాదే రాజశేఖర్, రఘువీర్ పండిత్, గుర్రం పల్లి లక్ష్మయ్య, ఎల్గని శ్రీధర్ బాబు(జె డి) గోపునామోని మల్లేష్ యాదవ్,జిల్లా జగదీష్,ఉదయ్ గౌడ్, బొద్ధం కపిల్ దేవ్, రంజిత్ గౌడ్,గాదె రామ్మోహన్,డి. నర్సింహా,తోట రాములు కుక్కల నర్సింహా,బొర్రా చంద్ర శేఖర్,బొద్ధం శ్రీకాంత్, జిల్లా విశాల్,కర్రే ఉమామహేశ్వర్, బోద్దం శ్రీశైలం యాదవ్, సయ్యద్ గౌస్ పాషా, కుక్కల నరేందర్, కుక్కల యాదయ్య, గుర్రంపల్లి రఘు, శంకర్,పిట్టల సత్తయ్య,నాగం లక్ష్మణ్,శివ,మోహన్ సాయి,జిల్లా కృష్ణ, సిద్దప్ప,శేఖర్ యాదవ్, కృష్ణకాంత్,బి. మహేందర్,జి.రాజు, బుయ్యని అరుణ్,పి రాజు,జేమ్స్,బుయ్యని మహేందర్, ఆవుల యాదయ్య,కమ్మ సాయి,బుయ్యని సాయి,కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనునిత్యం "నిత్య జనగణమన"

**ప్రజావినికిడి, (హైదరాబాద్):బ్యూరో**

అనునిత్యం "నిత్య జనగణమన' కార్యక్రమం హైదరాబాద్ అంబర్ పేట్ నియోజవర్గం నల్లకుంట డివిజన్ శివానంద్ నగర్ లో జరుగుతుంది. ఈ కార్యక్రమం ప్రారంభమై 13 వందల రోజులు అయ్యింది. సమాజంలో జాతీయత స్ఫూర్తి దేశ భక్తి సామాజిక అవగాహన తగ్గుతున్న నేపథ్యంలో వాటిని గుర్తు చేసి ప్రజలను దేశ భక్తి కూడా మన జీవితంలో భాగం అనే విషయాన్ని తెలియజెప్పి వారిలో స్వాతంత్ర్య పోరాట పటిమను రగులు గొల్పాలని లక్ష్యంతో జర్నలిస్టు నేలంటి మధు నేతృత్వంలో కొంత మంది యువ జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు కలిసి నిత్య జనగణమన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కరింనగర్‌లోని జమ్మికుంట పట్టణంలో పోలీసు అధికారి ప్రశాంత్‌రెడ్డి నిర్వహించిన జనగణమన కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని అంబర్ నియోజక వర్గం నల్లకుంట శివానంద నగర్‌లో ఈ కార్యక్రమాన్ని 2022 మే 7వ తేదీన ప్రారంభించారు. ఇక్కడ స్థాపించిన జెండాను జమ్మికుంట జనగణమన కార్యక్రమ నిర్వాహకుల చేతినుండి తీసుకొని 12 మంది యువకుల బృందం రెండు రోజుల పాటు జెండా ప్రాధాన్యతను గురించి ప్రజలకు తెలియ చెబుతూ రెండు రోజులు ర్యాలీగా హైదరాబాదుకు తీసుకవచ్చారు. ఈ జెండాను నల్లకుంటలో స్వాగతించి స్థానిక కౌన్సిలర్ యాకర అమృత జెండా గద్దెను నిర్మాణం చేయించి ఇక్కడ




జెండాను స్థాపించారు. దాదాపు 2 వందల మందికి పైగా ప్రజలు పలువురు, ప్రముఖులు,రాజకీయ నాయకుల సమక్షంలో స్థాపనోత్సవం ఉద్యమంగా జరిగింది. మొదటగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావుతో నిత్య జనగణమన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాటి నుండి నేటి వరకు వరద వచ్చినా వాన వచ్చినా ఎలాంటి అవాంతరాలు ఎదురు వచ్చినా కార్యక్రమం ప్రతినిత్యం నిరంతరాయంగా కొనసాగుతున్నది. కార్యక్రమంలో భాగంగా నిత్యం ఉదయం 8:30 నిమిషాలకు ప్రజలను జాగారూకులు చేయడం కోసం దేశ భక్తి గేయాలను ఆలపించడం జరుగుతుంది. పిమ్మట రాష్ట్రీయ గీతం జయ జయహే తెలంగాణ, వందేమాతరం గీతాన్ని ఆలపిస్తారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన గీతాన్ని వినిపించడం జరుగుతుంది. ఈ జెండాను ఆవిష్కరించడానికి ప్రతి రోజు ఒక అతిథిని ఆహ్వానించి వారి చేతుల మీదుగా ఆవిష్కరించబడుతుంది. ఆ తరువాత ఆహుతులకు చిన్ననాటి జెండా ఆవిష్కరణ స్మృతులను గుర్తు చేయడానికై పిల్లలకు,పెద్దలకు చాక్లెట్‌లను ఇస్తారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర, జాతీయ స్థాయి, రాజకీయ నాయకులు, సామాజికులు,ప్రజా ప్రతినిధులు,ప్రముఖులు, సెలబ్రేటీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు,కేంద్ర మంత్రులు విచ్చేసి వారి స్వహస్తాలతో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే గౌరవాన్ని అందుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నుండి మొదలుకొని ఉత్తర ప్రదేశ్ డిప్యూటి సీఎం కేపీ మౌర్యా వంటి ప్రజా ప్రతినిధులు ఎందరో విచ్చేసి కార్యక్రమంలో భాగం పంచుకున్నారు. ఇటువంటి జాతీయ ప్రయేజన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. దేశంలోనే ఎవరూ చేయని కార్యక్రమం అంబర్ పేట నియోజక వర్గంలో జరుగుతుండడం విశేషమన్నారు. పలువురి ప్రముఖులు పాల్గొన్న ఈ నిత్య జనగనమణ కార్యక్రమం 13 వందల రోజులు దాటి మరింత ముందుకు ఉత్సాహంగా కొనసాగుతున్నది. ఈ కార్యక్రమలో పాల్గొన వలసిందిగా నిర్వాహకులు ప్రతి ఒక్కరిని ఆహ్వానాన్నిస్తున్నారు. అదేవిధంగా జనవరిలో వచ్చే గణతంత్ర్య దినోత్సవాలను నెల రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి ఆహ్వానితులేనని నిర్వాహకులు వెల్లడించారు.

## ప్రజల వజ్రాయుధమైన సమాచార హక్కు చట్టం

# నిర్వీర్యమవుతుందా..?

**21ఏళ్లైనా సామాన్యుడికి అందని చట్టం.. - ప్రభుత్వాల వైఫల్యంపై రాపోలు లింగస్వామి ఫైర్..**

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ప్రతినిధిడిసెంబర్ 17:**

ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు పునాది అయిన సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) అమల్లోకి వచ్చి దాదాపు 21 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, నేటికీ సామాన్య ప్రజలకు అది అందని ద్రాక్షలా మారిందని ఆర్‌టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్స్ గ్రహీత, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్స్ గ్రహీత రాపోలు లింగస్వామి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పర్యటించి,సమాచార హక్కు చట్టానికి సంబంధించిన సూచిక బోర్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ కనిపించిన పరిస్థితులు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయని తెలిపారు. అనేక కార్యాలయాల్లో అసంపూర్తి వివరాలు, కొన్ని చోట్ల ఫోన్ నంబర్లను కాగితాలతో మూసివేసిన బోర్డులు దర్శనమిచ్చాయని పేర్కొన్నారు. ఇది చట్టాన్ని అమలు చేస్తున్న తీరు కాదని, కేవలం పేరుకే ఉన్న ఏర్పాట్లుగా ఉన్నాయని విమర్శించారు. ఇలాంటి నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న అధికారులు, సిబ్బందిపై



చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే కాదా? అని లింగస్వామి ప్రశ్నించారు. అలాగే తక్షణమే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పూర్తి సమాచారంతో కూడిన ఆర్‌టీఐ సూచిక బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలనే స్పష్టమైన ఆదేశాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాజధాని హైదరాబాద్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే, గ్రామ స్థాయిలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు. చట్టం అమల్లోకి వచ్చి







సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆర్‌టీఐ అంటే ఏమిటి? ఏ కార్యాలయంలో ఎవరి వద్ద సమాచారం కోరాలి? దరఖాస్తు ఎలా చేయాలి? అనే విషయాలపై సరైన అవగాహన లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఉన్న గొప్ప వజ్రాయుధం అని, అవినీతిని ప్రశ్నించే శక్తిని సామాన్యుడికి అందించిన చట్టమని లింగస్వామి గుర్తు చేశారు. అంతటి గొప్ప చట్టాన్ని ఆచరణలో నిర్వీర్యం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రాష్ట్ర,జిల్లా,గ్రామ స్థాయిల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించి, సమాచార హక్కు చట్టాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.

# వాజేడు మండలంలో గెలిసిన సర్పంచులు వీరే


దూలపురం


పెద్ద గొల్లగూడెం


ధర్మవరం


టేకులగూడెం


పూసూర్


చీకుపల్లి


కొంగాల


గుమ్మడిదొడ్డి


పేరూరు


ఎడ్జర్లపల్లి


మొరుమురు



చెరుకూరు


నాగారం


కృష్ణాపురం


అయ్యవారిపేట


మొరుమురు

**వాజేడు డిసెంబర్ 17, (ప్రజావినికిడి):**

పంచాయతీ ఎన్నికల్లో హోరాహోరీగా తలపడ్డ కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ స్వతంత్ర అభ్యర్థులకు ఓటర్లు మిశ్రమ ఫలితాలు ఇచ్చారు. మొత్తం 17 పంచాయతీలు ఉండగా పది పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలుపొందారు. మూడు పంచాయతీల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలుపొందారు. మూడు పంచాయతీల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలవగా,బీజేపీ మద్దతు తెలిపిన అభ్యర్థి ఒక పంచాయతీలో గెలుపొందారు. వాజేడు మండలంలోని 17 పంచాయితీలు గెలిచిన సర్పంచుల వివరాలు..

1) దూలపురం : యాలం విజయలక్ష్మి : కాంగ్రెస్
2) పెద్ద గొల్లగూడెం: :రబోయిన పార్వతి :స్వతంత్ర
3) ధర్మవరం : కాక సుమతి :కాంగ్రెస్
4) టేకులగూడెం : చిడెం బాలకృష్ణ : కాంగ్రెస్
5) పూసూర్ : దబ్బకట్ల సుమన్ :కాంగ్రెస్
6) చీకుపల్లి :గొంది సత్యనారాయణ : :ఆర్ఎస్
7) కొంగాల : ఆలం కళ్యాణి :కాంగ్రెస్
8) గుమ్మడిదొడ్డి : బోదెబోయిన భరత్: కాంగ్రెస్
9) చంద్రుపట్ల : అనుముల సంధ్యారాణి : స్వతంత్ర
10) పేరూరు : గోడ్డే సరోజిని :కూటమి కాంగ్రెస్
11) నాగారం : బోదె బోయిన స్వరూప : కాంగ్రెస్
12) కృష్ణాపురం : పూణేం విజయబాబు : కాంగ్రెస్
13) అయ్యవారిపేట: బెనిని : :ఆర్ఎస్
14 ) మొరుమురు - మడకం సుభద్ర (కాంగ్రెస్ )
15 ) ఎడ్జర్లపల్లి - అట్టాం మమత ( :జెపి )
16) చెరుకూరు - వాసం రాజబాబు ( కాంగ్రెస్)
17) చింతూరు - తెల్లం సుమంజలి ( :ఆర్ఎస్) గెలిసిన వారిలో ఉన్నారు.


చింతూరు -


చంద్రుపట్ల

# చార్మినార్ కో హటావో..శంషాబాద్ కో బచావో..

## శంషాబాద్ జాతీయ రహదారిపై జేఏసీ నేతలు,విద్యార్థులు మహా ర్యాలీ..







**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 17:**

చార్మినార్ కో హటావో శంషాబాద్ కో బచావో అంటూ జేఏసీ నేతలు బుధవారం శంషాబాద్ లో పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వందలాదిగా గుమిగూడి శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా నుండి ఎయిరోపోర్టు పోలీస్ స్టేషన్ కోత్వాల్ గూడ చౌరస్తా మహావీర్ బిల్డర్స్,ఆర్బీనగర్ మధురానగర్, ఎయిరోపోర్లు చౌరస్తా నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ తరువాత శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో రాస్తారోకో చేయడంతో పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జాం



అయ్యింది. దీంతో పోలీసులు రంగప్రవేశంచేసి ఆందోళనాకారులను అరెస్టు చేసి రోడ్డులో నిలిచిపోయిన వాహనాలను పంపివేశారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ లో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా నేతలు కొనమొల్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, జిల్లా ఆనంద్,ప్రణయ్, మాట్లాడుతూ, శంషాబాద్ ప్రాంతాన్ని చార్మినార్ జోన్లో ఎట్టి పరిస్థితిలో కలుపొద్దన్నారు. జీహెచ్ఎంసీలో కొత్తగా కలిపిన ఈ ప్రాంతంలోని కొన్నిప్రాంతాలను కలసి శంషాబాద్ను జోన్ గా ఏర్పాటు చేస్తే తమకు ఏమీ అభ్యంతరం ఉండదన్నారు. ప్రభుత్వం అసలు ప్రజల అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం ఏమాత్రం సరికాదన్నారు. శంషాబాద్ను జోన్గా చేసేంతవరకు జేఏసీ శాంతియుతంగా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి శంషాబాద్ను జోన్ చేయాకపోతే ఆందోళను మరింత ఉద్రితం చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు కూడ సమాచారం ఇవ్వకుండా చార్మినార్ జోన్లో ఎలా కలుపుతారని ప్రశ్నించారు. చార్మినార్ జోన్ ముందే అరాచకాలకు మారుపేరుగా ఉందని, చార్మినార్ ప్రాంతంలో చీటికి మాటికి అల్లర్లు జరుగుతాయని గుర్తించిన ప్రభుత్వాలు అప్రాంతంనుంచి వెల్లకుండా ఆరాంఘర్ నుంచి ఒక రోడ్డు అదే ప్రాంతం నుంచి మెహదీపట్నం నుంచి ఒక రోడ్డు ఏర్పాటు చేసిన విషయం ఇప్పటి రేవంత్ సర్కార్ కు తెలియదా అని ప్రశ్నించారు. అన్నీ తెలసిన ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని భావిస్తే పాతాలనికి తొక్కినట్టు చార్మినార్ జోన్లో కలుపకుండా ఎలాగో జీహెచ్ఎంసీ పరిధి పెంచుతున్నారు. కాబట్టి అంతర్జాతీయంగా పేరుపొంది ప్రజలు నివాసముండటానికి ఎంతో యోగ్యంగా ఉన్న శంషాబాద్ను జోన్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల కోరికను మన్నించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీలో ఉన్న నాయకులతో పాటు పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముషీరాబాద్ సర్కిల్లో అవినీతి పాలనను అడ్డుకునేది ఎవరు ?

## అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన పట్టించుకోని సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య..

- ముషీరాబాద్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ,సెక్షన్ ఆఫీసర్ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నట్టు ఆరోపణలు..
- టౌన్ ప్లానింగ్ అధికారుల అక్రమ సంపాదనకు అంతు లేదా.?
- ఫోన్ చేస్తే సమాధానం చెప్పని టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవేందర్..
- డిప్యూటీ కమిషనర్ కు ఫోన్ చేయాలంటే తిడతాడని జంకుతున్న ప్రజలు..

## ముషీరాబాద్ అడ్డా అక్రమ నిర్మాణాల గడ్డ..



**ప్రజావినికిడి,(ముషీరాబాద్):**
ప్రతినిధి,మున్సిపల్ అధికారులు అంటేనే అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి మా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాం మమ్ములను ప్రశ్నించే దమ్ము ధైర్యం ఉన్నత అధికారులకు లేదు అన్నట్లుగా ఉంది ముషీరాబాద్ సర్కిల్ అధికారుల వ్యవహార తీరు.ముషీరాబాద్ నియోజకవర్గం లో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని స్థానికులు టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవేందర్ కి,సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య కు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా ఫోన్ చేసిన ఫోన్ లేపకుండా అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై వివరణ అడిగేందుకు విలేకరులు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తి సమాధానం ఇవ్వడం లేదంటే అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎంత స్థాయిలో పూర్తిగా సహకరిస్తున్నారో జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు,జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ కె తెలియాలి.ఇక డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి అయితే ఏం మాట్లాడతారో ఆయనకే తెలియాలని తిట్టడం,వోర్రడం ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం చేస్తారని ఒక బాధ్యతగల అధికారి అన్న కనీస అవగాహన లేకుండా ఆయన మాట తీరు ఉండడం చూస్తుంటే ఆయనకు లంచాలు తీసుకుని ఎలా తప్పించుకోవాలో తెలియక అలా అరవడం చేస్తారని ప్రజలు మండిపడుతున్నారు. ముషీరాబాద్ సర్కిల్ అధికారులు ప్రభుత్వ అధికారుల వాళ్లే బాధ్యతాయుతంగా ప్రవర్తించడం లేదని నవాబ్ చిత్తార్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టి కోట్లు కట్టించిన ఈ అధికారులపై వెంటనే ఏసీబీ అధికారులు దాడులు చేయాలని ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే నిర్మాణాలకు ముషీరాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని ప్రజలు గుసగుసలు పెడుతున్నారు.

### భారీగా అవినీతి ఆరోపణలు..

ముషీరాబాద్ సర్కిల్ అధికారులపై భారీగా అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణ రావడంతో ఎవరు ఫోన్ చేసినా టౌన్ ప్లానింగ్ అధికారులు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని ఒకవేళ ఫోన్ ఎత్తితే అవినీతిని ప్రశ్నిస్తే ఏం సమాధానం చెప్పాలో తెలియక ఫోన్ ఎత్తడం లేదా.? ప్రభుత్వాన్ని నిబంధనలకు విరుద్ధంగా ముషీరాబాద్ నియోజకవర్గం లో నిర్మాణాలు చేపడుతున్నారని నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకుండా సీజ్ చేసిన బోర్డు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారని మరికొన్ని రోజుల తర్వాత ఆ అక్రమ నిర్మాణాలలో మరిన్ని లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. డిప్యూటీ కమిషనర్ కు ప్రశ్నిస్తే నోటీసులు ఇచ్చామని సమాధానం చెబుతున్నారు తప్ప తిరిగి అక్రమ నిర్మాణాలు జరగకుండా ఎక్కడ అధికారులు ప్రయత్నించడం లేదని వీళ్ళ అవినీతితో అక్రమ నిర్మాణము లేని డివిజన్ లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై నోటీసులు ఇచ్చామని కాలక్షేపం చేస్తున్నారు తప్ప కూల్చివేతలు చేయడం లేదని గాంధీనగర్ లో పక్కింటి నెంబర్1%-1-%380/17 ఐదు అంతస్తుల అక్రమ నిర్మాణం. గాంధీనగర్ లో శ్రీ పరమేశ్వర రామాలయం గుడి వద్ద పక్కింటి నెంబర్ 1%-3-%183/40/84/1 5 అంతస్థుల భారీ అక్రమ నిర్మాణం జరుగుతుందని అక్రమాలపై ప్రశ్నిస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు వాటికి సమాధానం చెప్పడం లేదని,కళ్ళముందు నిర్మాణాలు జరుగుతున్న కార్పొరేటర్లు మౌనంగా ఉంటున్నారంటే కార్పొరేటర్లకు టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణదారులు చేతులు తడిపారా.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ఎమ్మెల్యే ముఠా గోపాల్ విజిలెన్స్ విచారణకు ఆదేశించాలి

పరదల చాటున అక్రమ నిర్మాణాలు జరుగుతున్న సీజింగ్ బోర్డులు పెట్టిన బోర్డులు తొలగించి నిర్మాణాలు చేపడుతున్నారంటే టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులు ఇద్దరు కలిసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని, నియోజకవర్గంలో జరిగే అనేక అక్రమ నిర్మాణాలపై ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పందించి విజిలెన్స్ ఎంక్వయిరీ చేపట్టాలని జిహెచ్ఎంసి కమిషనర్ కు సూచించాలని ఇలా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్యే కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే అధికారులపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి వారి జేబుల్లో అక్రమ సంపాదన వేసుకొని అధికారులపై ఏసీబీ అధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



### ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించదా.?

పురపాలక శాఖ మంత్రి రేవంత్ రెడ్డి హయాంలో జిహెచ్ఎంసిలో భారీగా జరుగుతున్న అవినీతి అక్రమాలపై ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ముఖ్యమంత్రి అన్ని చూసుకోలేడు కాబట్టి సంబంధిత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు ఏం చేస్తున్నారని దీనిపై చీఫ్ సెక్రటరీ, ముఖ్యమంత్రి కార్యాలయం వెంటనే స్పందించి ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారికి విద్యుత్ శాఖ అధికారులు మీటర్లను ఎలా ఇస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే టౌన్ ప్లానింగ్ అధికారులు విద్యుత్ శాఖ అధికారులపై శాఖ పరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టే వారికి విద్యుత్ సౌకర్యం లేకుండా వాటర్ కనెక్షన్,డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు మున్సిపల్ అధికారులకు పదేపదే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని చెప్పిన అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న టౌన్ ప్లానింగ్ ఏసిపి సెక్షన్ అధికారిపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇంత భారీగా జరుగుతున్న అవినీతిపై ముఖ్యమంత్రి కార్యాలయం ఎలాంటి చర్యలు చేపడుతారు వేచి చూడాలి.







# ఆందోళనకరంగా రూపాయి పతనం

**డిసెంబర్: 17 ప్రజావినికిడి**
రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుమతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారాణాలకు తోడు అంతర్జీతాయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది. ఇప్పుడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యథేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడింగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు. సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశా యి. మరోపక్క రూపాయి పతనాన్ని నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది.ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92-94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500-69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడించారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది. రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదురి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత



వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్స్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చుయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి.ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్క దేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు. స్థానిక కరెన్సీలు, డిజిటల్ కరెన్సీలు, బంగారం వాడకం పెరగవచ్చు.

# ఆపరేషన్ సిందూర్ వ్యవహారం

## పృథ్వీరాజ్ చౌహాన్ వివాదాస్పద వ్యాఖ్యలు

### క్షమాపణలు చెప్పేది లేదని ప్రకటన

ముంబై,**డిసెంబర్: 17 ప్రజావినికిడి**



ఆపరేషన్ సిందూర్‌పై మహారాష్ట్ర మాజీ సిఎం పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే తాను క్షమాపణలు చెప్పేది లేదని ఆయన ప్రకటించారు. పహల్గాంలో ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. చవాన్ వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలో తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ క్షమాపణలు చెప్పేది లేదని స్పష్టం చేశారు. పుణెలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ గురించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇవికాస్త రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. దీనిపై భాజపా జాతీయ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ మాట్లాడుతూ.. పృథ్వీరాజ్ చవాన్ పాకిస్థాన్ ప్రతినిధిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. విజయ్ దివస్ నాడు మన సాయుధ దళాలను ఉద్దేశపూర్వకంగా దూషించి, వారిని రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. చవాన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీలు ఎందుకు ఖండించలేదని, ఆయనపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సైన్యంపై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మందలించిన విషయాన్ని ప్రస్తావించారు. చవాన్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భాజపా రాజ్యసభ ఎంపీ బ్రిజ్‌లాల్ కూడా చవాన్ వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ ఎప్పుడూ పాక్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ.. భారత్‌ను అవమానిస్తుందని విరుచుకుపడ్డారు. ఇక, భాజపా నేతల ప్రతిస్పందనల క్రమంలో చవాన్ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. 'ఇప్పుడు దీని గురించి నేను ఇంకేమీ చెప్పాలనుకోవడం లేదు. కానీ నేను ఎలాంటి క్షమాపణ చెప్పను. దాని అవసరం లేదు. నేను ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదని విలేకరులతో అన్నారు.

# రాజధాని కాలుష్యంపై ఆందోళన

## 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సర్కార్ ఆదేశం



న్యూఢిల్లీ**డిసెంబర్: 17 ప్రజావినికిడి** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. శీతాకాలం కావడంతో ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తలెత్తింది. గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య కట్టడికి ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని అన్ని సంస్థలకు 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌ను తప్పనిసరి చేసింది.ఢిల్లీ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తప్పనిసరిగా 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిలో పనిచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తామని కూడా హెచ్చరించింది. అంతేకాదు, కాలుష్య నిరోధక ఆంక్షల కారణంగా పని కోల్పోయిన రిజిస్టర్డ్ నిర్మాణ కార్మికులకు రూ. 10,000 పరిహారం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని ఢిల్లీలో కాలుష్యం కట్టడిపై అక్కడి ట్రిపుల్ ఇంజిన్ సర్కారు చేతులెత్తేసింది. రోజురోజుకూ దిగజారుతున్న కాలుష్య ప్రమాణాలపై బీజేపీ మంత్రి మంజీందర్ సింగ్ మంగళవారం ప్రజలకు క్షమాపణ చెప్పారు. కాలుష్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని అంగీకరించిన ఆయన, ఆ తప్పునకు మాత్రం మునుపటి ఆప్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కేవలం 9,10 నెలల్లో కాలుష్య స్థాయిని తగ్గించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో కాలుష్యం నేపథ్యంలో ఇక నుంచి పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (ఖజఅఆ)ని చూపిన వాహనదారులకే ఇంధనం నింపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం

**17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుదల**

**లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ తదితర రంగాల్లో ప్రగతి సాధించాలి**

**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు నాయుడు సూచన**




అమరావతి **డిసెంబర్: 17 ప్రజావినికిడి** వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తానని.. దీనికి అనుగుణంగానే అధికారులు పని చేయాలని, లక్ష్యాలను చేరుకోవాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచనలు చేశారు. గడిచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగామన్నారు. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నామని.. మొత్తం 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 5వ కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలని కలెక్టర్లకు తెలియజేశారు. వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలన్నారు. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకమని... జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నామని చెప్పారు. ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్థ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్‌మెంట్ కనిపించాలని తెలిపారు. పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయలని అన్నారు. గతంలో తెలంగాణతో పోటా పోటీగా ఉండేవాళ్లమని.. గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్నారు. దీన్ని తిరిగి గేరప్ చేయాలని.. అగ్ర స్థానానికి చేరాలని చెప్పుకొచ్చారు. 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగైందన్నారు. వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుందని అన్నారు. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలని సీఎం తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలని అన్నారు. ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. బీ ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10 -15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలని ఆదేశించారు. డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలన్నారు. హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. 2047కు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఏ ఒక్కరు వెనుకపడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుందని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవలను వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోవాని సమావేశంలో వెల్లడించారు.దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలన్నారు. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలని అన్నారు. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకమని స్పష్టం చేశారు. బాపట్లలోని సూర్యలంక లాంటి బీచ్‌ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# ఆధార్ డేటా సురక్షితం

## పార్లమెంటులో కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ,**డిసెంబర్: 17 ప్రజావినికిడి**



భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ డేటా బేస్ నుంచి ఆధార్‌కార్డు హోల్డర్ల డేటా దుర్వినియోగం జరగలేదని కేంద్రం స్పష్టంచేసింది. ఆధార్ డేటా బదిలీ, స్టోరేజీ సమయంలో అధునాతన ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ పర్యవేక్షణలో ఆధార్ వ్యవస్థ సురక్షితంగా ఉందని తెలిపారు. అధునాతన భద్రతా చర్యల కారణంగా పౌరుల ఆధార్ డేటా సురక్షితంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఉడాయ్‌లో సుమారు 134 కోట్ల మంది ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 16వేల కోట్ల అథంటేకేషన్ లావాదేవీలు జరిగాయని కేంద్రమంత్రి తన సమాధానంలో వెల్లడించారు. బలమైన సాంకేతిక, సంస్థాగత భద్రతా చర్యల కారణంగా ఆధార్ డేటా సురక్షితంగా ఉందని తెలిపారు. ఆధార్ డేటా భద్రతకు ఉడాయ్.. డిఫెన్స్- ఇన్- డెప్త్ విధానాన్ని అనుసరిస్తూ బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. ఇందులో ఒక లేయర్ దెబ్బతిన్నా.. మిగిలినవి డేటాకు రక్షణ కల్పిస్తాయని చెప్పారు. ఇది ఎప్పటికప్పుడు ఆధార్ సైబర్ సెక్యూరిటీకి సంబంధించి సూచనలు చేస్తుంటుందని పేర్కొన్నారు. దీనికితోడు స్వతంత్ర ఆడిట్ ఏజెన్సీలు కూడా ఆధార్ ఎకోసిస్టమ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# వారణాసి సెట్స్‌కు వస్తా

## రాజమౌళితో హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్




'వారణాసి' మూవీ సెట్‌కు వచ్చి షూటింగ్ చూడవచ్చా? అని హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్ మన తెలుగు దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళిని కోరారు. కామెరూన్ దర్శకత్వంలో రూపొందిన విజువల్ వండర్ 'అవతార్'. ఇప్పటికే రెండు భాగాలు వచ్చిన ఈ మూవీ ఇప్పుడు ముచ్చటగా మూడో భాగం 'అవతార్: ఫైర్ అండ్ యాష్'డిసెంబరు 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'అవతార్' టీమ్ భారత్‌లో వినూత్నంగా ప్రచారానికి తెర తీసింది. దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సహా కొంత మంది సినీ ప్రముఖులకు 'అవతార్ 3'ని చూపించారు. అనంతరం జేమ్స్ కామెరూన్, రాజమౌళి వీడియో కాల్ ద్వారా మాట్లాడుకున్నారు. సినిమా మేకింగ్, పాత్రల తీరు తెన్నుల గురించి ఒకరితోనొకరు చర్చించుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ విడుదల చేసింది. ఈ సందర్భంగా 'వారణాసి' మూవీ ప్రస్తుత పరిస్థితి గురించి రాజమౌళిని కామెరూన్ అడిగి తెలుసుకున్నారు. ఏడాదిగా షూటింగ్ జరుగుతోందని, మరో ఏడెనిమిది నెలల పాటు షూటింగ్ ఉందని రాజమౌళి వివరించారు. 'వారణాసి' షూటింగ్, సెట్స్ చూడాలని ఉందన్న కామెరూన్.. 'వచ్చి చూడవచ్చా' అని అడిగారు. ఈ మాటతో రాజమౌళి తెగ సంబరపడిపోయారు. 'మీరు రావడం ఎంతో సంతోషకరమైన విషయం. మా 'వారణాసి' టీమ్ మాత్రమే కాదు. మొత్తం సినిమా ఇండస్ట్రీ థ్రిల్ అవుతుంది' అని రాజమౌళి అనగా, 'పులులతో ఏదైనా షూట్ ప్లాన్ చేస్తుంటే చెప్పు' అని కామెరూన్ సరదాగా అనడంతో నవ్వులు వెల్లివిరిశాయి. సెకండ్ యూనిట్‌కైనా కెమెరా పట్టుకుని తాను కొన్ని సీన్స్ తీస్తానని కామెరూన్ చెప్పడం గమనార్హం. ఈ సందర్భంగా ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ.. 'అందరి కంటే ముందు 'అవతార్: ఫైర్ అండ్ యాష్' చూడటం నిజంగా ఎంతో సంతోషంగా ఉంది. మూవీలో సీక్వెన్స్, విజువల్స్, పాత్రలు తీర్చిదిద్దిన విధానానికి హ్యాట్సాఫ్. మూవీ చూస్తున్నప్పుడు థియేటర్‌లో చిన్న పిల్లాడిలా అయిపోయాను. బయటకు వచ్చాక కూడా అవే ఆలోచనలు వెంటాడాయి. ముఖ్యంగా కథానాయకుడు జేక్ నైతికంగా డైలమాలో పడే సన్నివేశాలు, అతడు తీసుకునే నిర్ణయాలు ఇందులో మరింత అద్భుతంగా చూపించారు. ఇంతకు మించి ఎక్కువ మాట్లాడితే స్పాయిలర్ అవుతుంది. అవతార్ ఫ్రాంఛైజీ వెండితెరకు ఒక బెంచ్ మార్క్ అని కొనియాడారు.



## జనవరి 30న థియేటర్స్ లో క్రైమ్ థ్రిల్లర్ 'జమాన'

సూర్య శ్రీనివాస్, సంజీవ్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'జమాన' భాస్కర్ జక్కుల దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. తేజస్వి అడప, బొద్దుల లక్ష్మణ్, శివకాంత్,శశికాంత్ నిర్మాతలు.ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది.చిత్ర యూనిట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దర్శకుడు భాస్కర్ జక్కుల మాట్లాడుతూ,జమాన సినిమా డిఫరెంట్ గా ఉంటుంది,మంచి థ్రిల్లర్ సబ్జెక్ట్ తో ఈ సినిమాను తీయడం జరిగింది.సినిమా ఆద్యంతం వినోదంతో పాటు ఊహించని ట్విస్ట్ లు ఉంటాయి. నిర్మాత శివకాంత్ మాట్లాడుతూ,జమాన సినిమాను దర్శకుడు భాస్కర్ చాలా గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే తో నడిపించారు. సినిమా తప్పకుండా అందరిని అలరిస్తుందని నమ్ముతున్నను.మా సినిమాకు సపోర్ట్ చేస్తున్న మీడియా వారికి కృత్షతలు అన్నారు.హీరో సూర్య శ్రీనివాస్ అలాగే సంజీవ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ,కష్టపడి చేసిన జమాన సినిమా జనవరి 30న థియేటర్స్ లో విడుదల కాబోతోంది. ఈ సినిమా మీ అందరికి నచ్చుతుందని నమ్ముతున్నాము అన్నారు.నేటి యువతరం ఆలోచనలకు అద్దం పట్టే చిత్రమిది. హైదరాబాద్ పాతబస్తీ నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది.జమాన చిత్రంలో చక్కటి వినోదంతో ఆకట్టుకుంటుంది.నేటి యూత్‌కి కనెక్ట్ అయ్యే అన్ని అంశాలు ఈ సినిమాలో ఉంటాయి.స్వాతి కశ్యప్,జారా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జగన్ ఏ,ఎడిటింగ్: ఎం.ఆర్.వర్మ, సంగీతం: కేశవ కిరణ్, రచన–దర్శకత్వం: భాస్కర్ జక్కుల.

## యువదర్శకుడు కెకె కన్నుమూత



టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. యువ దర్శకుడు కిరణ్ కుమార్ (కేకే) బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. ఆయన మృతితో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కిరణ్ కుమార్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కేజేక్యూ: కింగ్.. జాకీ.. క్వీన్' చిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. తన కలల ప్రాజెక్ట్ థియేటర్లలోకి రావడానికి ముందే దర్శకుడు మరణించడం చిత్ర బృందాన్ని మరియు అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కిరణ్ కుమార్ 2010లో కింగ్ నాగార్జున హీరోగా తెరకెక్కిన 'కేడి' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ సినిమా అప్పట్లో స్టైలిష్ మేకింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. నాగార్జున లాంటి పెద్ద హీరో తనకు అవకాశం ఇవ్వడం వల్లే తాను దర్శకుడిగా ఎదగగలిగానని కిరణ్ కుమార్ ఎప్పుడూ కృతజ్ఞతతో ఉండేవారు. ఇండస్ట్రీలో ఆయనను అందరూ 'కేకే' అని ఆప్యాయంగా పిలుచుకునేవారు. కాగా.. కిరణ్ కుమార్ మృతి పట్ల టాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటులు, దర్శకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రతిభావంతుడైన దర్శకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.

## ఏఐ ఆధారిత చెత్తను ప్రోత్సహించవద్దు



ప్రముఖ సినీ నటి శ్రీలీల సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ విజ్ఞప్తి చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో సృష్టిస్తున్న అసభ్యకరమైన, నిరాధారమైన కంటెంట్‌ను దయచేసి ఎవరూ ప్రోత్సహించవద్దని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఆమె ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు."టెక్నాలజీని వినియోగించుకోవడానికి, దుర్వినియోగం చేయడానికి చాలా తేడా ఉంది. సాంకేతికత జీవితాన్ని సులభతరం చేయడానికే కానీ, సంక్లిష్టం చేయడానికి కాదని నేను భావిస్తాను" అని శ్రీలీల తన పోస్టులో పేర్కొన్నారు. ఈ రంగంలో ఉన్న ప్రతీ అమ్మాయి కూడా ఎవరో ఒకరికి కూతురు, సోదరి, స్నేహితురాలు అని గుర్తుంచుకోవాలని అన్నారు. తాము సురక్షితమైన వాతావరణంలో ఉన్నామనే భరోసాతోనే చిత్ర పరిశ్రమలో పనిచేయాలని కోరుకుంటున్నామని తెలిపారు.తన పని ఒత్తిడి, షెడ్యూళ్ల కారణంగా ఆన్‌లైన్‌లో జరుగుతున్న చాలా విషయాలు తన దృష్టికి రాలేదని, శ్రేయోభిలాషులు చెప్పడంతోనే ఈ విషయం తెలిసిందని శ్రీలీల వివరించారు. ఫేక్ కంటెంట్ పరిణామం తనను తీవ్రంగా కలచివేసిందని, మానసికంగా కుంగదీసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనలాగే తోటి నటీనటులు కూడా ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందరి తరఫున తాను మాట్లాడుతున్నానని అన్నారు. ఈ వ్యవహారాన్ని ఇకపై సంబంధిత అధికారులు చూసుకుంటారని ఆమె స్పష్టం చేశారు.గత అక్టోబర్‌లో మరో ప్రముఖ నటి ప్రియాంక అరుళ్ మోహన్ కూడా తనపై వచ్చిన ఏఐ ఫేక్ ఫోటోల గురించి ఇదే విధంగా స్పందించారు. ఏఐని తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడానికి కాకుండా, సృజనాత్మకతకు వాడాలని ఆమె కోరిన విషయం తెలిసిందే.




## ఆస్కార్ రేసులో భారతీయ చిత్రం 'హోమ్‌బౌండ్'

భారతీయ చలనచిత్ర పరిశ్రమకు మరో అరుదైన గౌరవం దక్కింది. నీరజ్ ఘైవాన్ దర్శకత్వంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా ప్రధాన పాత్రల్లో నటించిన 'హోమ్‌బౌండ్' చిత్రం ప్రతిష్ఠాత్మక 98వ అకాడమీ అవార్డుల (ఆస్కార్) రేసులో నిలిచింది. ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో ఈ సినిమాను షార్ట్‌లిస్ట్ చేసినట్లు అకాడమీ ప్రకటించింది.ఈ ప్రకటన వెలువడిన వెంటనే చిత్ర నిర్మాత కరణ్ జొహార్ సోషల్ మీడియాలో తన ఆనందాన్ని పంచుకున్నారు. "హోమ్‌బౌండ్ ప్రయాణం పట్ల నేను ఎంత గర్వంగా, సంతోషంగా ఉన్నానో మాటల్లో చెప్పలేను. మా ఫిల్మోగ్రఫీలో ఇంతటి ముఖ్యమైన సినిమా ఉండటం ఒక గౌరవం" అంటూ ఆయన భావోద్వేగభరితమైన నోట్ రాశారు. కేన్స్ నుంచి ఆస్కార్ షార్ట్‌లిస్ట్ వరకు ఈ ప్రయాణం అద్భుతమని, తమ కలలను నిజం చేసిన దర్శకుడు నీరజ్ ఘైవాన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. 98వ అకాడమీ అవార్డుల కోసం మొత్తం 12 విభాగాల్లో ఎంపికైన చిత్రాల జాబితాను అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ విడుదల చేసింది. అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో 'హోమ్‌బౌండ్' చిత్రంతో పాటు అర్జెంటీనా, ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియా, స్పెయిన్ వంటి దేశాల చిత్రాలు కూడా పోటీలో ఉన్నాయి. ఆస్కార్ తుది నామినేషన్లను 2026 జనవరి 22న ప్రకటించనుండగా, మార్చి 15న అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది.



## మరో హిందీ మూవీలో తమన్నా

తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. బిగ్ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613